పని తీరుకు పట్టం కట్టబోతున్న ఉపాధ్యాయులు

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కోశాధికారి ఎడ్ల సైదులు



నవతెలంగాణ-చండూర్

వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సింహారెడ్డికి ఉపాధ్యాయులు ఓటేసి పనితీరుకు పట్టం కట్టబోతున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కోశాధికారి ఎడ్ల సైదులు తెలిపారు. గురువారం కనగల్ గుర్రంపోడు, మర్రిగూడెం, చింతపల్లి, గట్టుపల్, చండూరు, మునుగోడు, మండ కేంద్రాల పోలింగ్ హెల్ప్ డెస్కులను ఆయన సందర్శించి మాట్లాడారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన లొంగకుండా పనితీరుకు పట్టం కట్టినట్లు తెలిపారు. చండూరులో ఎన్నికల్లో 99శాతం ఓటర్లు ఓట్లను వినియోగించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి సైదులు, పెండెం గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు కస్పరాజు వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు పగిల భిక్షం, నాయకులు నక్కపోతు గిరి, దోటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

నల్లగొండ

శుక్రవారం ఫిబ్రవరి 28, 2025 www.navatelangana.com

మృతుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-చండూర్

మండలంలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వట్టికోటి నర్సింహా(45) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. గురు వారం బీఆర్ఎస్ నేతలు మృతదేహానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. దాతల సహ కారంతో కుటుంబానికి చేయూతన ందించారు. సంతాపం తెలిపిన వారిలో చెనగాని జంగయ్య, కట్కూరి సత్తయ్య, నకిరేకంటి నాగరాజు, చెనగాని నవీన్, బీఆర్ఎస్ కార్యకర్తలు వట్టికోటి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

నర్సరీ బిల్లులు రాక.. అప్పులు తీరక

అయోమయంలో మహిళా సంఘాలు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పరిధిలో రెండేండ్లుగా నర్సరీ బిల్లులు రాక తెచ్చిన అప్పులు తీరక మహిళా సంఘాలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ మహిళ సంఘాలను అభివృద్ధి చేసి, మహిళలను సంపన్నులుగా మార్చాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు కేటాయించిన నర్సరీలకు సంబంధించి బిల్లులు రాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మహిళా సంఘాల మహిళలను కష్టాలపాలు చేసింది. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో నర్సరీలో మొక్కల పెంపకానికి 2022-23లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళ సంఘాలైన విజయ లక్ష్మి సమభావన సంఘంకు రూ.4,79,000 కేటాయించగా, 2023-24 సంవత్సరంలో ప్రగతి లక్ష్మి సమభావన సంఘానికి రూ.4,00,000 కేటాయించారు. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో పనులు ప్రారంభించి ఎరువును కలిపిన ఎర్ర మట్టిని ప్లాస్టిక్ సంచులలో కూలీలతో నింపి మొక్కలు నాటి మున్సిపాలిటీకి అందజేస్తారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కానీ ఇచ్చిన చెక్కులకు ప్రభుత్వాలు డబ్బులు జమ చేయకపోవడంతో చెక్కులు చెక్కులు గానే మిగిలిపోయాయని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా మహిళా సంఘాలు అప్పు చేసి ఖర్చు చేసిన బిల్లులు రాకపోవడంతో అనేక కష్టాలు పడుతున్నారు. నందికొండ మున్సిపాలిటీ ,కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి మహిళలు తమ గోడు విన్నవించుకుంటున్న ఫలితం లేకుండా పోయిందని మహిళా సంఘాలు వాపోతున్నాయి. మహిళ సంఘాలలో ఉన్న మహిళలను కోటీశ్వరులు చేస్తానన్న ప్రభుత్వాలు, వాళ్లని కోటీశ్వరులు చేయకున్నా పర్వాలేదు కానీ వాళ్ళ అప్పుల పాలు కాకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా మున్సిపాలిటీలో మహిళ సంఘాలు చేసిన నర్సరీ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లిస్తే చాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇట్లా ఉంటే గత రెండు సంవత్సరాల పాత నర్సరీ బకాయిలు చెల్లించకుండానే మళ్లీ నందికొండ మున్సిపాలిటీలో నర్సరీ పనులు మరో మహిళా సంఘం వారికి కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఇంకా ఎన్ని మహిళా సంఘాలను స్వయం ఉపాధి పథకాల కింద పనులకు బిల్లులు చెల్లించకుండా మోసం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో స్థానిక నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనును వివరణ కోరగా తమ పరిధిలో ఏమీ లేదని వారు చేసిన పనులకు చెక్కులు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ పరంగా ఆర్థిక శాఖ నుండి బిల్లులు చెల్లింపు కాకపోవడంతో ఆలస్యం అవుతుందని తెలిపారు.



పోలింగ్ ప్రశాంతం



- పోలింగ్ తీరును పరిశీలించిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మిర్యాలగూడ డివిజన్లో ప్రశాంతంగా ముగిసింది. మిర్యాలగూడ డివిజన్‌లోని మిర్యాలగూడలో రెండు దామరచర్ల అడవిదేవుల పల్లి, నిడమనూరు, త్రిపురారం, అనుముల, తిరుమలగిరి సాగర్, వేములపల్లి, మాడుగులపల్లి, పెద్దవూర మండలాలలో ఒకటి పోలింగ్ కేంద్రాల చొప్పున మొత్తం 11 పోలింగ్ కేంద్రాలు ఉండగా పురుషులు, 779 మహిళలు 535 మొత్తం 1314 ఓట్లు ఉన్నాయి. ఇందులో 741 పురుషులు, 504 మహిళలు మొత్తం 1248 ఓటు హక్కును వినియోగించుకోగా 94.98 శాతం పోలింగ్ నమోదు ఐయింది. అడవిదేవులపల్లి మండలంలో 8 ఓట్లు ఉండగా ఎనిమిది మంది ఓటు హక్కును వినియోగించుకుని వంద శాతం పోలింగ్ నమోదు చేశారు. అత్యధికంగా మిర్యాలగూడలోని బకాల్వడి స్కూల్లో 456 ఓట్లు ఉండగా 439 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96.27 శాతం నమోదు అయింది. అత్యల్పంగా వేములపల్లి మండలంలో 45 ఓట్లు ఉండగా 40 ఓట్లు పోలయ్యాయి అందులో 35 మంది పురుషులు 9 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడ 88.89శాతం పోలింగ్ నమోదయింది. మాడుగుల పల్లి మండలంలో పోలింగ్ తీరిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మిర్యాలగూడ దామరచర్ల మండలాలలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తహసిల్దార్ హరిబాబు పరిశీలించారు. డివిజన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డివిజన్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది బ్యాలెట్ బాక్స్ లను గట్టి బందోబస్తు నడుమ నల్గొండలోని కౌంటింగ్ కేంద్రానికి తరలించారు. మార్చి మూడున అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

కేతెపల్లి : కేతేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 174 పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 53 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా 50 ఓట్లు పోలయ్యాయని రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి చెప్పారు.

చిట్యాల: వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. చిట్యాల పట్టణ కేంద్రంలోని 171వ బూతులో 103 ఓట్లకు 101 ఓట్లు 98.058 శాతం పోలయ్యాయి. పోలింగ్ సందర్భంగా ఉదయం నుండి యూటీఎఫ్ నాయకులు పోలింగ్ బూత్ వద్ద తమ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, బొబ్బలి సుధాకర్‌రెడ్డి,లడే రాములు, జిట్ట సరోజ, కత్తుల లింగస్వామి ,టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, నాయకులు సాగర్ల సత్తయ్య ఏషమల్ల నాగయ్య, గడగోజు సతీష్, రంగా రామలింగయ్య, దాసరి శ్రీరాములు, జిట్టా రాజు, బొప్పని యాదయ్య, ఉయ్యాల యాదయ్య కొంగరి నరసింహ, సీహెచ్.రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: నార్కట్పల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పరిచిన పోలింగ్ కేంద్రం 170లో ఉదయం 8 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ప్రశాంతమైన వాతావరణంలో 63 మంది ఓటర్లకు గాను మధ్యాహ్నం 12 గంటల వరకు 18 మంది పురుష ఓటర్లు ఏడుగురు మహిళా ఓటర్లతో 25 ఓట్లు పోలయ్యాయి.రెండు గంటల వరకు34 మంది పురుష ఓటర్లు 16 మంది మహిళా ఓటర్లతో 50 ఓట్లు పోలయ్యాయి.మధ్యాహ్నం మూడు గంటల వరకు 40 మంది పురుషులు 18 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.సాయంకాలం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి పురుష ఓటర్లు 41 మహిళా ఓటర్లు 18 పూర్తిగా 63 మంది ఓటర్లకు గాను 59 మంది ఓటర్లతో 94 శాతం ఓట్లు పోలింగ్ నమోదైందని తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు.నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఎన్నికల కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి స్థానిక ఎస్సై డి.క్రాంతికుమార్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్,నల్లగొండ జిల్లా హెల్త్ అసిస్టెంట్ జి.భిక్షం, స్థానిక వైద్య సిబ్బంది తమ పూర్తి సహాయ సహకారాలు అందించారు.

చండూరులో 99 శాతం, గట్టుప్పల్‌లో 100 శాతం పోలింగ్

చండూరు : మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ మందకోడిగా సాగింది.మండలంలో మొత్తం 68 ఓట్లు ఉండగా 67 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 47, స్త్రీలు 20 మంది ఓటు వేయగా మండలంలో 99 శాతం పోలింగ్ నమోదైనట్లుగా చండూర్ ఆర్డీవో శ్రీదేవి వెల్లడించారు. ఒకరు ఓటును వినియోగించుకోలేకపోయారు.పోలింగ్‌కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్‌ను విధించి, భారీబందో బస్తును సీఐ వెంకటయ్య,ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు పోలింగ్‌కేంద్రానికి ఎమ్మెల్సీ ఓటర్లకు 200 మీటర్ల దూరంలో తమ..తమ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని చివరి సారిగా అభ్యర్థుల మద్దతుదారులు ఓటును అభ్యర్థించారు.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ కొనసాగింది.



నకిరేకల్.....

గట్టుప్పల్‌లో.. మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో పోలింగ్ జరిగింది.గట్టుప్పల్ మండలంలో 21 మంది ఓటర్లకు గాను 21 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 100శాతం ఓటింగ్ నమోదైంది. ఇందులో పురుషులు 13 మంది, మహిళలు 08 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఎస్సై వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రాములు ఆధ్వర్యంలో కొనసాగింది.

నకిరేకల్ : ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 202 ఓట్లకు గాను 197 ఓట్లు పోలయ్యాయి.

మర్రిగూడ: వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ (179) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎం.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో మొత్తం 67 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. 36 మంది పురుషులు, 31 మంది స్త్రీలు. అందులో 36 మంది పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్త్రీలు 31 గాను 30 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఒకరు గైర్హాజరైనట్టు మొత్తం 67 మంది ఓటర్లకు 66 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 98.50శాతం పోలింగ్ శాతం నమోదయిందని మండల ఎన్నికల అధికారి తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవో సుధాకర్, ఏపీవో నవీన్, పోలింగ్ ఆఫీసర్ సునీల్, వహీద్ రెవెన్యూ సిబ్బంది మధు, పోలీస్ సిబ్బంది శంకర్ రెడ్డి, అనిల్, వినీత్, యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-కేతెపల్లి

శ్రీ శ్రీ పచ్చల పార్వతీ సోమేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారము కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ పచ్చలపార్వతి సోమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. మొదటగా అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీరేశం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, శివాలయం కమిటీ చైర్మెన్ తిరుగుడు జితేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బొజ్జ సుందర్ పాల్గొన్నారు. అదేవిధంగా బీమారం గ్రామంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వామి వారి విగ్రహాని ప్రారంభించారు. అనంతరం కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ బడుగుల కవిత, కాంగ్రెస్ నాయకులు బడుగుల నరేందర్ యాదవ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ పార్వతీ సహిత రామలింగేశ్వర స్వామి కళ్యాణ వేడుకలను ఆలయ అర్చకులు జిగురు లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పద్మశాలి సంఘం వారిచే తలపాగాను స్థానిక పద్మశాలి భవన్ నుండి ఊరేగింపుగా ఆలయానికి తీసు కువచ్చారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే వీరేశం పుష్ప దంపతులు హాజరై ప్రత్యేక పూజలు ని ర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మూడుదుడ్ల కృష్ణమూర్తి, ఆలయ చైర్మెన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్నగౌడ్, బొప్పని యాదగిరి, సిహెచ్.చంద్ర, కందాల ప్రవీణరత్నారెడ్డి, మాజీ చైర్మెన్లు వీరవెల్లి రఘునాథ్, మీలా దేవేంద్రప్రసాద్, కోటగిరి శ్రీను, శివ గురుస్వామి, కట్టగురు వెంకన్నగౌడ్, ముత్యాల భిక్షంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లప్ప స్వామిని దర్శించుకున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాజవరం గ్రామంలో మల్లప్పస్వామి కల్యాణ మహోత్సవానికి గ్రామకమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరై మల్లప్ప స్వామిని దర్శించుకున్నారు. గ్రామ కమిటీ సభ్యులు బొల్లెపల్లి రమణరాజు, పోలెపల్లి మల్లయ్య లు బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,రామకృష్ణ నాయక్, షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి,వివియస్ ప్రసాద్, అబ్దుల్ కరీం, గజ్జల నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,నితిన్, తేరా అఖిల్ రెడ్డి, అనుముల కోటేష్, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, మల్లప్పస్వామి ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు, సుంకిశాల తండా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్



నవతెలంగాణ-నాంపల్లి

నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పోలింగ్ సహాయక కేంద్రం ఏర్పాటు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు కోసం మరోసారి ఓటు వేసిన ఉపాధ్యాయులందరికీ టీఎస్‌యుటిఎఫ్ నాంపల్లి మండల పక్షాన యుటిఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ, నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు పల్లేటి వెంకన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ బత్తుల యాదయ్య కోశాధికారి రాస మండలం శ్రవణ్, గాదపాక సైదులు, టీఎస్‌యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, కత్తి కృష్ణారెడ్డి, గిరి యాదయ్య, కామనబోయిన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మర్రిగూడ

మండలం కేంద్రంలో ఉన్న శ్రీభవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం పురోహితులు ఎల్‌వి.శర్మ సాయినాథ్ ఆధ్వర్యంలో రుద్ర హోమం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రానికి చెందిన చెరుకు శ్రీరామ్ గౌడ్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఉంటుందని, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

'దున్నఇద్దాసును స్మరించుకోవాలి'



నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ తొలి దళితకవి దున్నఇద్దాసును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం చింతపల్లి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా దున్నఇద్దాస్ ఆరాధనోత్సవాలలో భాగంగా గ్రామ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటం కార్యక్రమానికిహాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర గల దున్న ఇద్దాసును స్మరించుకుంటూప్రతి ఏటా జాతర్లను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు సుంకిరెడ్డి పద్మావతి సంజీవరెడ్డి, నడ్డి లింగయ్య యాదవ్,జిల్లా బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ అబ్బాస్, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫ,చామల మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ కరీం, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, నితిన్, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, పాశం శ్రీనివాస రెడ్డి,పోలోజు రమేష్ చారి,వంగాల భాస్కర్ రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి, దున్న సురేష్, మండల యువ నాయకులు సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

రెడ్‌రిబ్బన్ క్లబ్ కాలేజీల అవగాహనా సదస్సు నిర్వహణకు నిధులు మంజూరు

- ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేశ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

జాతీయ సేవ పథకం, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమ నిర్వహణను మెచ్చుకొని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఒకరోజు రెడ్ రిబ్బన్ క్లబ్ , పీర్ లీడర్స్ కన్వెన్షన్ రెడ్ రిబ్బన్ క్లబ్ మీద అవగాహనా సదస్సును నిర్వహించుటకు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని రెడ్ రిబ్బన్ క్లబ్ కాలేజీలకు నిధులు మంజూరు చేశామని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్ గురువారం తెలిపారు. నిధులు మంజూరు జరగడంపై మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజాఅల్తాఫ్ హుస్సేన్ ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్.అల్వాలరవి ప్రతిపాదనలు పంపినందుకు సమన్వయకర్త డాక్టర్. మద్దిలేటి పసుపులకు నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, ఎన్ఎస్-ఎస్ఎల్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ రావు పాల్గొన్నారు.

కంపచెట్లను తొలగించిన ఏరుకొండ రాము



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని కొత్త బాయి గ్రామం కుమ్మరి గూడెంకు వెళ్లే రోడ్డుకు ఇరు వైపులా కంప చెట్లతో దారి కమ్ముకపోవడంతో గ్రామానికి వచ్చిపోయే వాహన దారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో గమనించిన గ్రామానికి చెందిన కొండమల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము తన సొంత నిధుల తోటి గురువారం జెసిబి సహాయంతో దారికి ఇరువైపులా ఉన్నటువంటి కంప చెట్లను తొలగించి అనంతరం గ్రామంలోని వీధుల వెంట పేరుకుపోయిన డ్రైనేజీ జెసిబి సహాయంతో పూడికను తొలగించాడు. సేవా దృక్పథంతో పని చేసినటువంటి ఏరుకొండ రామును పలువురు గ్రామస్తులు అభినందించారు.

వాయు లింగేశ్వరాలయంలో అన్నప్రసాద వితరణ



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ 9వ వార్డు పరిధిలో బీసీ కాలనీలో వాయు లింగేశ్వర దేవాలయంలో గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష ఉపసంహరణ సందర్భముగా ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి సహకరించిన ట్రాన్స్కో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బత్తుల రామయ్యను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో బత్తుల నాగరాజు ,వేముల శ్రీకాంత్, బండారు రామాంజనేయులు, బండారు శ్రీనివాస్, బండారు కృష్ణ, బత్తుల నాగ భాస్కర్, బండారు రామసాయి, బత్తుల శ్రీకాంత్ ,తమ్మిశెట్టి విజయకాంత్ ,తమ్మిశెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడకు బీసీ కమిషన్ సభ్యులు రాక



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణానికి తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ఈ నెల 28న రానున్నారని తహసీల్దార్ ఎస్.హరిబాబు, సహాయ బిసి సంక్షేమ శాఖాధికారి ఎస్తేరు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. హైదరాబాద్ నుండి బయలు దేరి మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మీటింగ్ హాలులో కులగణన, సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష నిర్వహిస్థారని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు హైదరాబాద్‌కు తిరిగి వెళ్తారని వారు పేర్కొన్నారు.

ఫ్రీ చికెన్ ఫ్రై, ఎగ్స్‌కు బారులు దీరిన జనాలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ఇందిరాగాంధీ సెంటర్‌లో వెన్ కాబ్ పౌల్ట్రీ ఆధ్వర్యంలో ఫ్రీగా చికెన్ ఫ్రై, ఎగ్స్ గురువారం పంపిణీ చేశారు. దీంతో ప్రజలు బారులు తీరి అందిన కాడికి తిన్నారు.కొంతమందికి దొరకపోవటంతో వెనుదిరిగిపోయారు. ఈ కార్యక్రమంలో వెన్‌కాబ్ పౌల్ట్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన దుంతూరి శంకర్‌గౌడ్ తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో మృతి చెందాడు.మృతిచెందిన శంకర్‌గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు.

మిర్యాలగూడలో ఓటు వేసిన టీచర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని బకాల్వడి పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు టీచర్లు బారులు తీరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి సోదరుడు అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన తండ్రీ కొడుకులు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తండ్రీ కొడుకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎర్ర హరికిషన్, ఎర్ర హరీష్ అగ్నిహోత్ర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రంలో మొత్తం 54 ఓట్లు ఉండగా తండ్రి కొడుకులు ఒకేసారి ఓటింగ్ వేశారు. ఈ సందర్భంగా హరీష్ అగ్నిహోత్ర మాట్లాడుతూ ఓటు వేయడం మన బాధ్యత అని,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తన తండ్రి హరికిషన్తో కలిసి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

'నిజాయితీకి మారుపేరు నర్సిరెడ్డి'

నవతెలంగాణ-కోదాడటౌన్



నీతి, నిజాయితీకి మారు పేరు అలుగుబెల్లి నర్సిరెడ్డి అని, ఆయనను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల మీద ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పోరాటం చేస్తారని ప్రజాసంఘాల నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం ముత్యాలు అన్నారు. గురువారం స్థానిక కోదాడ పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. వారివెంట యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ధనమూర్తి, ఎం శ్రీనివాసరావు, పాండురంగ చారి, మైసయ్య, రాజు, బాలరాజు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం

- నాలుగేండ్లుగా పేరుకుపోయిన దరఖాస్తులు
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు 25శాతం రాయితీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్





రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం కలిగించింది. నాలుగేండ్లుగా పరిష్కారానికి నోచుకోని దరఖాస్తులు జిల్లా పరిధిలోని అన్ని మునిసిపాలిటీలలో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. అనధికారికంగా ఉన్న ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వన్‌టైం సెటిల్మెంట్ ఓటీస్ విధానం అమలు చేసి 25శాతం రాయితీ ప్రకటించింది. గడువు కూడా మార్చి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం విధించింది ఇండ్లు నిర్మించుకొని ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఓటిఎస్ విధానం అమలుకు మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు సరైన ఆధారాలు చూపి తమ దరఖాస్తులను పరిష్కరించుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమీపంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో ఫీజు చెల్లించి స్థలాలను క్రమబద్ధీకరించుకోవచ్చు. మార్చి 31 తర్వాత ఓటిఎస్ విధానం వర్తించదు. దీంతో 25శాతం రిజిస్ట్రేషన్ ఫీజు రాయితీ కోల్పోయే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 19 మునిసిపాలిటీలలో 1,93,213 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు 48,345 పరిష్కారం అయ్యాయి. ఇంకా 1,46,868 దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోలేదు. 2020 సంవత్సరం నుండి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ముందుగా ఒక వెయ్యి చెల్లించిన వారి దరఖాస్తులను పరిష్కరించాలని. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పురపాలక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఇప్పటివరకు కొన్నింటిని పరిష్కరించారు. మిగతా వాటికి ఎవరూ ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం ఓటిఎస్ విధానానికి చర్యలు చేపట్టింది. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో 65,209 దరఖాస్తులు ఉండగా 12,815 పరిష్కారమయ్యాయి. నల్లగొండ జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలలో 72,642 దరఖాస్తుండగా 23 , 110 పరిష్కారమయ్యాయి. యాదాద్రి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలలో 55, 362 దరఖాస్తుండగా 10,420 పరిష్కారమయ్యాయి.

వెంటనే క్రమబద్ధీకరించుకోవాలి: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ప్రభుత్వం 25శాతం ఫీజు రాయితీ కల్పించినందున దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే తమ స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి. గడువులోపు క్రమబద్ధీకరించుకున్నట్లయితే దరఖాస్తుదారులకు మేలు జరుగుతుంది. అన్ని ప్రభుత్వ గృహ నిర్మాణ సంక్షేమ పథకాలకు అవకాశం లభిస్తుంది.



ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-కోదాడటౌన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన ప్రజలందరూ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో సీమ గురవయ్య భవనంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 13 మాసాలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని వారన్నారు. ఆరు గ్యారెంటీ నేటికీ అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డారు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు కోటి ఆశలతో ఉన్నారని ఒంటె పెదవుకు నక్క ఆశ పడ్డట్టు పథకాల అమలు కోసం ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆరుబాటమే తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని వారు అన్నారు. రానున్న కాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ యొక్క సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మండల కమిటీ సభ్యులు కొరట్ల శీను ఏనుగుల వీరాంజనేయులు షేక్ లతీఫ్ బాబా, షేక్ మస్తాన్, కన్యబోయిన సైదులు రేఖ తిరుపయా సంపత్ పిచ్చయ్య కాసాని కిషోర్, మల్లెల వెంకన్న పాల్గొన్నారు.



అనాథలకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన చక్కా వాసవి కిశోర్ తన వివాహ వార్షికోవత్సం సందర్భంగా గురువారం ముకుందాపురం అనాథాశ్రమంలో అనాథలకు బ్రెడ్‌లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేద అనాథలకు ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిశోర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పెన్షనర్ల క్రీడా సాంస్కృతిక గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మార్చి నెల 16,17,18 తారీకుల్లో కోదాడలో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ పెన్షనర్ల క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం క్రీడలకు సంబంధించిన గోడపత్రికను మంత్రితో పాటు రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించటం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. ఈ ఘనత సీతారామయ్యకు కోదాడ పెన్షనర్ల సంఘానికి దక్కుతుందన్నారు. పెన్షనర్లలో ఉత్సాహం నింపటానికి ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం పట్ల అభినందించారు. క్రీడల నిర్వహణకు తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రెండు సంవత్సరాల క్రితం రిటైర్ అయిన ఉద్యోగులకు కూడా ఇంతవరకు బెనిఫిట్ అందలేదన్న విషయాన్ని మంత్రి కి వివరించారు. పీఆర్సి, పెండింగ్ డిఏలు తదితర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి త్వరితగతిన పరిష్కారమయ్యేటట్లు కృషి చేస్తానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, పెన్షనర్ల సంఘం నాయకులు దేవదానం, ఎంఎస్ఎన్ రాజు, వీరబాబు, చంద్రశేఖర్, తాటి ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య ,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి అధికారులకు ఆహ్వానం

నవతెలంగాణ-గరిడేపల్లి



శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు గరిడేపల్లి మండల అధికారులకు పలువురు ప్రజాప్రతినిధులకు గిరిజన సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. శుక్రవారం హుజూర్నగర్‌లోని టౌన్ హాల్లో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ అధికారులకు ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో అందరి భాగస్వామ్యం ఉండే విధంగా అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులును ఆహ్వానించామని వారందరూ జయంతి ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని వారు కోరారు. మండల తాసిల్దార్ కవిత, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలి కంటి నరేష్, ఏఎస్ఐ రాముల నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి తోపాటు పలువురు అధికారులకు ప్రజాప్రతినిధులకు వివిధ పార్టీల నాయకులకు ఆహ్వాన పత్రికను అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోతు వెంకటేశ్వర్ల నాయక్ (వీటి), బానోతు శ్రీనివాస్ నాయక్, బానోతు సైదా నాయక్, వాంకుడోత్ హుస్సేన్ నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు జయరాం నాయక్, ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు శివనాయక్, వాంకుడోత్ గోవింద నాయక్, ఎస్టీసెల్ మండల నాయకులు రమేష్, భంగ్యా నాయక్, చంద్రశేఖర్, ఎస్టీసెల్ నాయకులు గుగులోతు సుధాకర్, బానోతు శంకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు వంశీ ఎంపిక

నవతెలంగాణ-నేరేడుచర్ల



జాతీయ స్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు దారముళ్ళ వంశీ ఎంపిక అయ్యారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన దారముళ్ళ వెంకటయ్య సైదమ్మ ల కుమారుడు దారముళ్ళ వంశీ కష్టాల కడలిని ఈది, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను అణువణువునా నింపుకుని, పీడీత ప్రజలకు సామాజిక న్యాయాన్ని అందించడం కోసం పోలీస్ (తెలంగాణ స్పెషల్ పోలీస్, 12వ బెటాలియన్, నల్గొండ) ఉద్యోగాన్ని సాధించి బతుకు సమరంలో నిలబడ్డాడు. అయినప్పటికి కల్లూరు కబడ్డీ క్రీడా వారసత్వాన్ని కొనసాగిస్తూ అచంచలమైన విశ్వాసంతో ముందుకు సాగుతున్నాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ కబడ్డీ పోటీలలో వంశీ తన క్రీడా ప్రతిభతో తెలంగాణ పోలీస్ టీమ్ తరుపున ఎంపికై నారు. మార్చి 2 నుంచి 6 వరకు పంజాబ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి పోలీస్ కబడ్డీ పోటీల్లో వంశీ పాల్గొననున్నారు. వంశీ ఎంపిక పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు కల్లూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మద్దిరాల

మార్చి 25, 26, 27వ తేదీలలో నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర రైతుసంఘం మహా సభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మోరగుండ్ల లక్ష్మయ్య, కంబాల శ్రీనివాస్‌లు రైతులకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో నూతనకల్లు, మద్దిరాల మండల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలు మద్దెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మార్చి 25, 26 ,27 నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభల్లో రైతాంగా ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని తీసుకుంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తొట్ల ప్రభాకర్, యానాల వెంకటరెడ్డి, యాసా యుగంధర్ రెడ్డి, ఏలేటి సోమిరెడ్డి, మోరగుండ్ల నారాయణ, ఆకుల లింగయ్య, నామాల సత్తయ్య మేకల లింగయ్య, బంటు లక్ష్మయ్య,, నర్సింగ్ కొమరయ్య, బత్తిని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

- జిల్లాలో ఓటు హక్కును వినియోగించుకున్న 2,530 మంది ఉపాధ్యాయులు
- పోలింగ్ 94.96 శాతం నమోదు
- పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట ఆనంద విద్య నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. గురువారం ఎవిఎం పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లలకు గాను 935 ఓట్లు పోలయ్యాయి, దానిలో పురుషులు 548, స్త్రీలు 387 ఓట్లు వేసారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,664 మంది ఓటు హక్కు



సూర్యాపేట కలెక్టరేట్

వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఎస్పి రవి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునగాల:

మండలంలో ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.గురువారం మునగాల జిల్లా పరిషత్ హైస్కూల్లో 150 పోలిం గ్ స్టేషన్ లో ఉపాద్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 65ఓట్లకు గాను 56 ఓట్లు పోలైనట్లు అధికా రులు తెలిపారు. యిందులో పురుషులు 40మంది కాగా 16 మంది మహిళా టీచర్లు వున్నారు. మొత్తం 56ఓట్లు పోలై 86.15శాతంగా నమోదైనట్లు తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు తెలిపారు. కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్‌వద్ద మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పాలకీడు:

పాలకవీడు పోలింగ్ కేంద్రంలో మొత్తం22 ఓట్లకు గాను 20 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

తుంగతుర్తి:

నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో 54 ఓట్లకు గాను, 44 మంది పురుష అభ్యర్థులు, 7 మహిళలు మొత్తం కలిపి 51 మంది తమ ఓట్లను సద్వినియోగం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. 94.44 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. ఎన్నికల అధికారి స్థానిక తహసిల్దార్ దయానందం ఎన్నికల తీరును ఎప్పటికప్పటికీ పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట డిఎస్పి రవికుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై క్రాంతి కుమార్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట



తుంగతుర్తిలో..

పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు తధ్యమని యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలింగ్ సహాయక కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మేరకు నర్సిరెడ్డి గెలిస్తే ఓటర్ గెలిచినట్లే.. మరెవరు గెలిచిన వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులే అన్నారు. రాష్ట్రంలో విద్యా బడ్జెట్ పెంచడం ద్వారానే నాణ్యమైన విద్యతో పాటు, అందరికీ విద్య అందించడం సాధ్యమని తెలిపిన మొదటి వ్యక్తి నర్సిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే వ్యక్తి నర్సిరెడ్డి అన్నారు.ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాడే వ్యక్తి నర్సిరెడ్డి గెలుపు తధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి సూర్యప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి ఎల్లయ్య, బీవనపల్లి శ్రీనివాస్, దేవరాజ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల:

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 117 ఓట్లు ఉండగా 113 మంది ఓటు వేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, ఆర్డీఓ వేణుమాధవ రావు, డీఎస్పీ రవి, తహసీల్దార్ కృష్ణయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఏజంట్లకు, సిబ్బంది సెల్ ఫోన్ అనుమతి లేదని చెప్పారు. పోలింగ్ కేంద్రం, బయట ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు.



చివ్వెంలలో..

అర్వపల్లి:

మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అలుగుబెల్లి నరసింహారెడ్డికి మద్దతుగా ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూటీఎఫ్ ఇన్‌చార్జి డి బాలాజీ, యూటీఎఫ్ మండల జనరల్ సెక్రెటరీ నోముల వెంకటేశ్వర్లు, జాజిరెడ్డిగూడెం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, కేవీపీఎస్ మండల నాయకులు కొమ్ము విజయకుమార్, రైతు సంఘం నాయకులు సిగ శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి వజ్జె వినయ్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోతె:

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించగా.. 91.67శాతం పోలింగ్ నమోదైనట్లు పోలింగ్ అధికారి నాగలక్ష్మి తెలిపారు. పోలింగ్ సరళిని సీఐ రామకృష్ణారెడ్డి అంచన వేశారు. ఎన్నికల్లో వామపక్ష ఉపాధ్యాయ సంఘాలు సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలు చిట్టీలు పంచుతూ అలుగు బెలినర్సిరెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏలె సీనయ్య నరసింహ రావు, లక్ష్మీనారాయణ, నరేందర్, కోటేశ్వరరావు, ఎల్లయ్య, దుర్గారావు, మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్,



మోతె..

వెలుగు మధు, చేగువేరా రమేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి:

తిరుమలగిరి మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నెంబర్ 141 జెడ్పీహెచ్ స్కూల్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినాయని తహసిల్దార్ హరిప్రసాద్ అన్నారు. నలగొండ, వరంగల్, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తిరుమలగిరి లోని ఓట్లు 12 మంది స్త్రీలు, 47 మంది పురుషులు మొత్తంగా 59 ఉండగా వాటిలో 12 మంది మహిళలు,44 మంది పురుషులు మొత్తంగా 56 మంది ఓట్లు పోలయ్యాయని 95శాతం ఓట్లు వేయడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. అనంతరం బ్యాలెట్ బాక్సులను నల్గొండకు తరలించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ బ్రహ్మయ్య మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల:

మండలంలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 95 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా గురువారం నిర్వహించిన పోలింగ్లో 92.83శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎలక్షన్ అధికారి తెలిపారు. వీరిలో 63 మంది ఉపాధ్యాయులు ఉండగా 25 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఆత్మకూరు ఎస్:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 52 ఓట్లకు గాను 50 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 42 మంది పురుషులు ఎనిమిది మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96.15శాతం ఓటింగ్ నమోదు అయినట్లు తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాన్ని సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్ డీఎస్పీ రవి సందర్శించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని పలివాడ గ్రామంలో కడమంచి ఎల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.ఆయన భౌతికకాయాన్ని గ్రామ మాజీ ఉపసర్పంచ్ కల్లూరు నగేష్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి పావిరాల మత్స్యగిరి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అప్పం సురేందర్, జనపాల రమేష్, కళ్ళెం మనీష్, సింగపంగా శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉమ్మడి నల్లగొండ,వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఏసీపీ రమేశ్‌కుమార్ ఎన్నికల సరళిని గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతవాతా వరణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నా యన్నారు.ఈ కార్యక్ర మంలో ఎన్నికల అధికారి అశోక్, ఆర్ఐ పూర్ణచందర్, ఎస్‌హెచ్ఓ రజినికర్, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ పోరాటస్ఫూర్తితో ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విప్లవ వీర కిశోరం చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తితో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని, తద్వారా దోపిడి,పీడనల నుండి,సామాజిక అణిచివేత, అసమానతల నుండి విముక్తి కలుగుతుందని పీడీఎస్‌యూ నాయకులు రాచకొండ ఉదయ్ విద్యార్థి,యువతకు పిలుపునిచ్చారు. ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో గురువారంచంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్మిడి గోపాల్‌రెడ్డి, జి.మల్లేష్,శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సంపంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు శివారులో ఉరేసుకుని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం టంగుటూరు శివారులోని కెనాల్ పక్కన, తుమ్మ చెట్టుకు వ్యక్తి ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై రజినికర్ తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరుకు చెందిన రామ నర్సింహారెడ్డి ఉరివేసుకున్న సంఘటనను చూసి పోలీసులకు తెలియజేశారు.ఆలేరు పోలీసులు ఘటనాస్థలానికి వెళ్లి చూసి, అక్కడ ఉన్న బండి నెంబర్ ద్వారా మృతుని అడ్రస్ తెలుసుకోగా, బానోతు వెంకన్న(24)గా గుర్తించారు.ఇతనిది ప్రెసిడెంట్ ఆఫ్ ముత్యాలమ్మ తండా నర్సంపేట మండలం వరంగల్ జిల్లాగా గుర్తించారు.మృతుడు నైలాన్‌తాడుతో తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు.కుటుంబకలహాలతోనే ఉరేసు కున్నాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం బాడీని బంధువులకు అప్పగించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేద ముస్లిములకు రంజాన్ సరుకులు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి



అల్ ఇమాం విద్యా సంస్థ (అల్ ఇమాం ఎడ్యుకేషన్ సొసైటీ) ప్రతినిధి షహీద్ ఫహీం హైదరాబాద్ సౌజన్యంతో పేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ సరుకులు (గిఫ్ట్ ప్యాకేజీ)లు పంపిణీ చేశారు. గురువారం భువనగిరిలోని పారిశ్రామికవాడ (ఇండస్ట్రియల్ ఏరియా)లో అల్ ఇమాం సంస్థ ఉపాధ్యక్షులు, భువనగిరి ప్రాజెక్టు ఇన్‌చార్జి సయ్యద్ రజా హుస్సేన్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది పేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకేజ్‌లు పంపిణీ చేయనున్నారు. పవిత్ర రమజాన్ మాసంలో అందరితో సమానంగా పేదలు సైతం ఉపవాస దీక్షలు (రోజాహ్) పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సయ్యద్ అద్నాన్‌రజా, షియా ముస్లింపెద్దలు లాయఖ అలీ పాల్గొన్నారు.

శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో దేవాలయ కమిటీ చైర్మెన్ రాపోలు రమేష్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి కల్యాణమహోత్సవం భక్తిశ్రద్ధలతో రంగ రంగ వైభవంగా నిర్వహించారు.



స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు. దేవాలయ కమిటీ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, మేక అశోక్‌రెడ్డి, రాపోలు నరసింహ, అంబటి ఉపేంద్ర రవీందర్‌రెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, బడుగు రమేష్, పున్న రమేష్, అప్పం రామేశ్వరం, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, మహమ్మద్ జమీరోద్దీన్, కునూరు ముత్తయ్య కట్ట దశరథరెడ్డి, బొడ్డు సురేందర్ రావు, బలుగురి అంజయ్య, గోషిక చక్రపాణి, అప్పం గోయల్, పున్న అమరేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన మచ్చ మైసయ్య ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా ముద్దసాని కిరణ్‌రెడ్డి పాల్గొని మృత దేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.వారికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడిగె భిక్షపతి,మొగిలిపాక రమేష్,విష్ణు, సురేందర్, ముద్దసాని శేఖర్‌రెడ్డి, పబ్బు ఎల్లయ్య ముద్దసాని రఘుపతిరెడ్డి, యాసఅంజిరెడ్డి, నరేందర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



రేపు ఇసుక బహిరంగ వేలం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ తహసీల్దార్ కార్యాలయంలో మార్చి ఒకటవ తేదీన ఉదయం 11 గంటలకు ఇసుకను బహిరంగ వేలం వేయనున్నట్టు తహసీల్దార్ శివకోటి హరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం పాటలో ఇసుకను పొందిన వారు తక్షణమే డబ్బులు చెల్లించి అదే రోజు ఇసుకను తీసుకెళ్లాలని తెలిపారు.

మహాశివరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బసవ లింగేశ్వర స్వామి బుగ్గ రామన్న దేవాలయంలో శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారము స్వామివారి రథాన్ని పురపాలక వీధుల గుండా డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగించారు.అనంతరము దేవాలయ ఆవరణలో నక్క శ్రీనివాస్ -గీత దంపతులు , నక్క శివకుమార్ సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ప్రజలు ,మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్లు ధర్మకర్త మండలి సభ్యులు.యూత్ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షులు చేరాల సుధీర్, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్ ,సహాయ కార్యదర్శి చేరాల లింగస్వామి, కోశాధికారి వంగూరి శివ శంకర్,క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శులు బాలమైసి నవీన్, గౌరవ సభ్యులు పూస్పాల రవి ,వంగూరి క్రాంతి కుమార్, కట్కూరి లింగస్వామి, చేరాల నవీన్, చేరాల కిరణ్ కుమార్, చెక్క శ్రీకాంత్, వంగూరి రాము , అనిల్,గాండ్లపాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా ఉపాధిపనులను ప్రారంభించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్




జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పనులు ప్రారంభించాలని కోరుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధిహామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏం పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు, ఇతర పనులు చేయడానికి లేక డబ్బులు రాక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి కూలీలపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదన్నారు.ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. కూలీలు ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని, జాబ్‌కార్డు ఇవ్వాలని కోరారు. రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు, మంచినీరు సౌకర్యం, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ రూ.800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, జిల్లా నాయకులు వి.రాంబాబు పాల్గొన్నారు.

ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా మల్లేశ్‌యాదవ్

- పార్టీకి అందించిన సేవలకుగాను గుర్తింపు

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా సిరబోయిన మల్లేశ్‌యాదవ్‌ను నియమిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీగౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.సామాన్య వ్యక్తి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారంటే అతిశయోక్తి కాదు.నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీకి సేవలు అందిస్తూ పార్టీ పై పూర్తి నమ్మకంతో ముందుకు సాగుతూ ప్రజల్లోకి చొచ్చుకెళ్లిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు.



విద్యార్థి దశ నుండే రాజకీయాలపై మక్కువ వీడని విద్యాభ్యాసం

చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే పదం ఎప్పుడూ వింటూ ఉంటాం. మల్లేష్‌యాదవ్ తన విద్యాభ్యాసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎ పొలిటికల్ సైన్స్ బీఎడ్ఎల్ ఎల్‌బీ పూర్తి చేసి విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్‌యూఐలో పని చేస్తూ ఆ విధంగా తన రాజకీయ జీవితం ప్రారంభించి నూతనంగా ఏర్పడిన మండలానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బూత్ లెవెల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా, జనగామ నియోజకవర్గానికి సంస్థాగత ఎన్నికల్లో బీఆర్‌ఓగా వివిధ హోదాల్లో పని చేస్తూ పదేండ్ల పాటు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి సఫలమయ్యారు.వంగపల్లివద్ద యుటర్న్ దూరంగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని జనసమూహంతో భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించి హైకోర్టులో ప్రజా ప్రయోజనార్థం పిల్ దాఖలు చేశారు.కాటేపల్లిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో యువతకు స్థానికంగా ఉపాధి కల్పించాలని పెద్దఎత్తున ధర్నా నిర్వహించగా ప్రస్తుత పంచాయతీరాజ్ మినిష్టర్ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కరోనా కష్టకాలంలో నిత్యావసర సరుకులు ప్రజలకు అందజేసి సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకుగానూ తనకు పార్టీలో క్రియాశీల బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మధుయాష్కీ గౌడ్‌కు, జిల్లా మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలుతీరును ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి పని చేశానన్నారు.



తాటి రామచంద్రం ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్

బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తాటి రామచంద్రం ప్రథమవర్ధంతిని గురువారం పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు లింగస్వామిగౌడ్, ఎమ్ఎ.ఖయ్యూమ్, చామకూర రాజయ్య, నల్ల నర్సింహ, ఎస్‌కె.జానీబాబు, చింతల సాయిలు, వర్కాల రవి, ఎమ్‌డి.చాంద్‌పాషా, ముత్యాల గణేశ్, బొడిగె బాలకృష్ణ, ఊదరి యాదయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- యాదాద్రి జిల్లాలో ఓటింగ్ శాతం 96 57శాతం.
- గుండాల, రాజపేట రామన్నపేటలో 100 శాతం పోలింగ్

నవతెలంగాణ-భువనగిరి

వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 17 పోలింగ్ కేంద్రాల్లో మొత్తము 96.57శాతం ఓటింగ్ నమోదు కాగా గుండాల, రాజాపేట, రామన్నపేట మండలాల్లో 100శాతం పోలింగ్ జరిగింది. జిల్లాలో 984 ఓట్లకు 950 ఓట్లు పోలయ్యాయి .భువనగిరి పోలీస్ స్టేషన్లో 209 ఓట్లకు 204 ఓట్లు పోలై 97.61శాతం, బీబీనగర్ మండలం 26 ఓట్లకు 25 ఓట్లు 96.15 శాతం, రామన్నపేట 6 ఓట్లకు 6 ఓట్లు 100 శాతం, తుర్కపల్లి 13 ఓట్లకు 12 ఓట్లు 92.31శాతం, యాదగిరిగుట్ట 67 ఓట్లకు 64 ఓట్లు 95.52 శాతం, ఆలేరు మండలం 97 పోట్లకు 93 ఓట్లు 95.88 శాతం, గుండాల మండలం 18 ఓట్లకు 18 ఓట్లు 100 శాతం, ఆత్మకూరు మండలం 46 ఓట్లకు 43 ఓట్లు 93.48 శాతం, మోత్కూరు 70 ఓట్లకు 67 ఓట్లు 95.71 శాతం, అడ్డగూడూరు 18 ఓట్లకు 17 ఓట్లు 94.48 శాతం, మోటకొండూరు 26 ఓట్లకు 25 96.15 శాతం, మోటకొండూరు 26 ఓట్లకు 25 ఓట్లు 96.15 రాజాపేట 46 ఓట్లకు 46 ఓట్లు 100శాతం, చౌటుప్పల్ 106 ట్లకు 103 ఓట్లు 97.17 భూదాన్ పోచంపల్లి 48 ఓట్లకు 46 ఓట్లు 95.83 శాతం, సంస్థాన్ నారాయణపురం 50 ఓట్లకు 49 98% రామన్నపేట 59 ఓట్లకు 57 ఓట్లు 49 ఓట్లు 96.61,వలిగొండ 79 ఓట్లకు 75 ఓట్లు 94.94 శాతం ఓట్లు పోలింగ్ అయ్యాయి.

ఓటింగ్ పెంపునకు ఉపాధ్యాయ సంఘాలు కృషి

జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి ఎన్నికల అధికారులతో పాటు ఉపాధ్యాయ సంఘాలు కృషి చేశాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్కో పాఠశాలను లేక ఉపాధ్యాయులను మూడు నుంచి ఐదుసార్లు కలిసి ఓటు వేయవలసిందిగా ఆయా ఉపాధ్యాయ సంఘాలు పర్యటించి కోరారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల అవతల ఉండి ఎంత మంది ఓటు వేశారు. రానివారు ఎంతమందిని తెలుసుకుంటూ ఫోన్లు చేసి పిలిపించుకున్నారు.సాధారణ ఎన్నికలను తలపించే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఆయా పార్టీలు బలపరచడంతో పార్టీ నాయకత్వంతో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున పోలింగ్‌కేంద్రాల వద్ద ఉన్నారు.



భువనగిరిలో..

పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు

జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హనుమంతరావు గురువారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గల పోలింగ్‌స్టేషన్ నెంబర్ 124 , యాదగిరిగుట్ట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 128 , పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గల పోలింగ్‌స్టేషన్ నెంబర్ 137 పరిధిలో జరుగుతున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సరళిని పరిశీలించారు.

మోటకొండూరు : నల్గొండ, వరంగల్, ఖమ్మం, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ వద్ద యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ ప్రచారంలో పాల్గొన్న యూటీఎఫ్ అభ్యర్థులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.మొత్తం 26 మంది ఓటర్లకు గాను 22 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు.84.62 శాతం పోలయ్యాయి.మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల పోలింగ్‌కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సందర్శించారు. ఆయన వెంట తహసీల్దార్ నాగదివ్య,ఎస్సై నాగుల ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.


రామన్నపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన 139 పోలింగ్ కేంద్రంలో మొత్తం 59 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 35 పురుషులు, 22 మహిళల ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సహాయ ఎన్నికల అధికారి, తహసీల్దార్ లాల్‌బహదూర్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లో 10 గంటలలోపు ముగ్గురు, 12 గంటల లోపు 27, రెండు గంటల లోపు 53, నాలుగు గంటల లోపు 57 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 35 మంది పురుష ఓట్లు 22 మహిళా ఓట్లు ఉన్నాయి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్‌కేంద్రం వద్ద 144వ సెక్షన్‌తో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.భారీ బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు.

భూదాన్‌పోచంపల్లి: పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నిర్వహించిన నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగాయి మొత్తము ఓటర్లు 48 ఓటర్లకు గాను పురుషులు 30 మంది మహిళలు 18 మంది పోలింగ్ ముగిసే సమయానికి 46 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ శాతం 97.87శాతం రిటర్నింగ్ అధికారినాగేశ్వరరావు తెలిపారు కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో శేఖర్‌రెడ్డి,అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి సందర్శించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీవాణి, అధికారులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

రాజపేట: టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో జరగగా 100 శాతం పోలింగ్ నమోదైందని పోలింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు పోలింగ్ జరగగా ఎస్సై అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. 144 సెక్షన్ అమలు చేశారు. 46 మందిలో 35 మంది పురుషులు కాగా 9 మంది మహిళా టీచర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు.



భూదాన్‌పోచంపల్లిలో..



మోటకొండూరులో..



భువనగిరిలో...

మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండల ంలోని గౌస్‌నగర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు, భగత్ యూత్ మాజీ అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో మాలధారణ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.నాలుగేండ్లుగా శివపార్వతుల కల్యాణాన్ని గ్రామస్తులు, దాతల సహకారంతో దేవాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత భూష బోయిన లింగమ్మ కిష్టయ్య యాదవ్, వారి కుమారుడు కోడలు భూషబోయిన సంతోష నర్సింహాయాదవులను శివ స్వాముల బృందం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శివస్వాముల బృందం సభ్యులు నల్లమాసుబాలరాజుగౌడ్, రాగీర్ బాలరాజుగౌడ్, బోడపట్ల మోహన్‌రెడ్డి, రాగిరి కృష్ణగౌడ్, బోడపట్ల రాజిరెడ్డి, ఈర్ల భాస్కర్, నల్లమసు మహేందర్, నిఖిల్, నల్లమాసు ప్రసాద్‌గౌడ్, రాళ్లబండి శేఖరాచారి, పాక మహేష్‌యాదవ్, బలూరి మధుకర్‌రెడ్డి,గుండు సాయిరెడ్డి, పాక అమరేందర్‌యాదవ్, వడ్డేబోయిన పాండు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 95.03 శాతం పోలింగ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ఏడు మండలాల్లో కలిపి 95.3శాతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు పోలయ్యాయి. గరిడేపల్లి మండలంలో మొత్తం ఓట్లు 94 ఉండగా 89 పోలయ్యాయి. పోలింగ్ శాతం 94.68 హుజూర్నగర్ మండలంలో 185 కోట్లు ఉండగా 178 పోలయ్యాయి. పోలింగ్ శాతం 96.22 మఠంపల్లి మండలంలో 34 ఓట్లు ఉండగా 34 ఓట్లు పోలయ్యాయి. నేరేడుచర్ల మండలంలో 95 ఓట్లు ఉండగా 88 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం 92.63 పాలకీడ మండలంలో 22 ఓట్లు ఉండగా 20 పోలయ్యాయి పోలింగ్ శాతం 90. 91 మేళచెరువు మండలంలో 21 ఓట్లు ఉండగా 20 పోలయ్యాయి. పోలింగ్ శాతం 95.24. చింతలపాలెం మండలంలో 12 ఓట్లు ఉడగా 11 పోలయ్యాయి పోలింగ్ శాతం 91.67 మొత్తం నియోజకవర్గ పరిధిలో 463 ఓట్లు ఉండగా 440 పోలయ్యాయి.



డబ్బులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తాం

- విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రయివేట్ యాజమాన్యాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మార్చ్ 3వ తేది నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.ప్రైవేట్ కాలేజీల యజమాన్యాలు పూర్తిగా కాలేజీ ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు తమ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల దగ్గరికి వెళ్లి హాల్ టికెట్లు అడిగితే పెండింగ్‌లో స్కాలర్‌షిప్‌లు పడకపోవడంతో మొత్తం డబ్బులు చెల్లించాలని చెబుతున్నాయని విమర్శించారు. విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని తాళ్ల మల్కాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లు పంపిణీ చేశారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఫౌండేషన్ నిర్వాహకులు



మామిడి సౌజన్య లక్ష్మణ్‌ల కూతురు మామిడి అశ్రిత జన్మదిన వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేసి స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద నాయక్, వీరస్వామి, రంగయ్య, మండవ వెంకటేశ్వర్లగౌడ్, నందిపాటి సైదులు, పాల్గొన్నారు.

రాజపేటలో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిమాన్విత అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో ఈ పల్లకి సేవ జరిగింది. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ అంతకుముందు మహాన్యాస పూర్వక రుద్రాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, సోమయ్య, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బిజుగం చంద్రశేఖర్, మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బల్ల దామోదర్, రంగా నర్సింలు, బిర్రు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, బుడమ సత్యనారాయణ పాల్గొన్నారు.



క్రీడా నైపుణ్యతను పెంచాలన్నది పూలమ్మ ఫౌండేషన్ లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

గ్రామా యువతలో ఉన్న క్రీడా నైపుణ్యతను పెంచాలన్నది వెదిరె పూలమ్మ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్షులు వెదిరే మెగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్ అన్నారు. బుధవారం రాత్రి మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద తమ తల్లి వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఫౌండేషన్ పేరుతో ముదిరించిన టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంనే ప్రసిద్ధిగాంచిన కొంపెల్లి ఏకశిల రూపం దాల్చి కొలువుదీరిన పార్వతీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు నియోజకవర్గంలోని ప్రతిపల్లె నుండి వేలాదిగా తరలివచ్చి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జాల వెంకన్నయాదవ్, బోయపర్తి లింగయ్య, మక్కెన అప్పారావు, జీడిమడ్ల యాదయ్య, బాజామనోజ్, మేఘన వీరాభిమాని శ్రీరామ్, బోయపర్తి ప్రసాద్, మోగుదాల శంభు లింగం, బోయపర్తి సురేందర్, సూర రమేష్, వడ్డేపల్లి దుర్గాప్రసాద్, బొల్లెపల్లి వెంకన్న, కిరణ్, సూర శ్రీశైలం దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

1962 పశు వైద్య సిబ్బందికి..

ఆరు నెలలుగా అందని వేతనాలు

జీతాలు లేక పూట గడవడం లేదని ఆవేదన

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో మూగజీవాలకు సేవలందిస్తున్న సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇంట్లో పూట గడవక ఇబ్బంది పడుతున్నారు. నిత్యావసర సరుకులు కొనుగోలు చేయదానికి దబ్బులు లేక విలవిలలాదుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మూగజీవాల పట్ల వైద్య సేవలు అందిస్తున్న 1962అంబులెన్స్ పశు సంచార వాహన సిబ్బందికి తక్షణమే నిధులను విడుదల చేసి వారి యొక్క కుటుంబాలకు బాసటగా నిలుస్తారని సిబ్బంది వేడుకుంటున్నారు.అప్పుల వాళ్ళు ఇంటికి వచ్చి తమను వేధిస్తున్నారని, గోల్డ్‌లోన్లు ఈఎంఐలు కట్టలేక నానాఅవస్థలు పడుతున్నారు.అప్పు చేసి బతకాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డున పడాల్సి వస్తుందని, ప్రతినెల తమకు సరైన సమయానికి జీతాలు చెల్లించే విధంగా చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా వేడుకుంటున్నారు. రాష్ట్రంలో నియోజకవర్గానికి రెండు అంబులెన్స్ చొప్పున సిబ్బంది సేవలో నిర్వహిస్తున్నారు.

సిబ్బంది వివరాలు ఇలా...

సంచార పశువైద్యశాల వాహనంలో ఒక డాక్టర్ ఒక పేరావేట్, ఒక డ్రైవర్, ఒక హెల్పర్ ,నలుగురు సిబ్బంది ఒక్కో వాహనానికి పనిచేస్తున్నారు. కాగా ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో అప్పులు కట్టలేక వడ్డీలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నామని,పిల్లలకు జ్వరం వస్తే ఆస్పత్రికి కూడా తీసుకువెళ్లే పరిస్థితిలో ఖర్చులకు డబ్బులు లేక గోడును వెళ్ళబోతున్నారు.లోన్ తీసుకున్న సంస్థ వాళ్ళ ఇంటికి షోకాజ్ నోటీసులు పంపిస్తున్నారు.ఏం చేయాలో అర్థం కాక అయోమయ దీనస్థితిలో ఉన్నారు.పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి ఆదుకుంటారని వేచి చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో రైతుల పంటపొలాల దగ్గరికి వెళ్లి మూగజీవాలకు సేవలందిస్తున్నా తమవృత్తి పట్ల సేవలను గుర్తించి ఆదుకుంటారని ఆశతో 1962 అంబులెన్స్ సిబ్బంది ఎదురుచూస్తున్నారు.



ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- నల్లగొండ జిల్లాలో 94.6 శాతం ఓట్లు పోలింగ్
- కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- పోలింగ్‌బాక్సులు భద్రతకు మూడంచెలు పోలీసు బందోబస్తు
- ఎస్పీ శరత్ చంద్రపవర్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్,వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన తర్వాత కలెక్టర్ నల్గొండ జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాల, సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అంతేగాక పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పోలింగ్ నమోదు, తదితర విషయాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ ద్వారా వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోకి వచ్చే 12 జిల్లాల పోలింగ్ సరళిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వెబ్ కాస్టింగ్ ద్వారా నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అన్ని జిల్లాల పోలింగ్‌కేంద్రాలలో పోలింగ్‌సరళిని సాంకేతికంగా పర్యవేక్షించడం జరిగిందని, సాంకేతికత వల్ల ఇది చాలా సులభమైందన్నారు.తనతో పాటు, అదనపు కలెక్టర్ ,ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, వారి ఏఆర్‌ఓలు ఇతర బృందాలు పూర్తిగా సహకారం అందించి సమన్వయంతో పని చేయడం జరిగిందని తెలిపారు. 12 జిల్లాల పరిధిలో ఎం ఎల్ సి ఎన్నికలు జరగడం తమకు సవాల్‌గా



ఉన్నప్పటికీ అందరి సహకారంతో ఎన్నికలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల. లెక్కింపు కు సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావివద్ద ఉన్న గోదాములో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,స్ట్రాంగ్ రూమ్ వద్ద ఎస్కార్ట్ ఏర్పాటు ,బందోబస్తును ఏర్పాటు చేశామని,మార్చి 3 న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ జరగనుందని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు నియోజక వర్గంలో ఇలా


వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు 16.78శాతం ఓట్లు నమోదు కాగా,మధ్యాహ్నం 12 గంటలకు 48.68శాతం,2 గంటలకు 76.33శాతం పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి 93.55శాతం ఓట్లు నమోదయ్యాయి.

నల్లగొండ జిల్లాలో 94.6శాతం శాతం ఓట్లు పోలింగ్

నల్లగొండ. జిల్లాలో 37 పోలింగ్‌స్టేషన్లలో 4683 మంది ఓటర్లకు గాను 4033 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.94.66 శాతం నమోదయింది ఉదయం 10 గంటలకు 20.31శాతం,మధ్యాహ్నం 12 గంటలకు 55.48శాతం,మధ్యాహ్నం 2:00కు 80.61 శాతం, సాయంత్రం 4 గంటలకు 94.6శాతం ఓట్లు పోలయ్యాయి.

పోలింగ్ బాక్సుల భద్రతకు మూడంచెల పోలీసు బందోబస్తు ఎస్పీ శరత్ చంద్రపవార్

నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 37 పోలింగ్‌కేంద్రాలలో గురువారం ప్రశాంతంగా ముగిసిందని. జిల్లాలో ఎక్కడా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోలేదని ఎస్పీ శరత్చంద్ర పవార్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల పోలింగ్‌కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 3న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ వరకు నల్లగొండ సమీపంలో ఉన్న ఆర్జాలబావి



పాలిటెక్నిక్ కళాశాలలో స్ట్రాంగ్‌రూములలో నిక్షిప్తం అవుతున్న పోలింగ్‌బాక్స్‌లకు మూడంచెల పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్, వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్‌ఓ జె. శ్రీనివాస్ సందర్శించారు.

అభివృద్ధి పనులను త్వరగా చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మున్సిపాలిటీలో పరిధిలో ఉన్న టాక్స్ కలెక్షన్ ఇప్పటివరకు ఎంత జరిగిందని, 49శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ తెలుపగా ,టాక్స్ కలెక్షన్ డిమాండ్ సమయానికి నోటీసులు జారీ చేస్తున్నారా లేదా అని అడిగి టాక్స్ కలెక్షన్ స్పీడ్ అప్ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు.వార్డ్ ఆఫీసర్‌లు ప్రతిరోజు ఎంత టాక్స్ కలెక్షన్ చేస్తున్నారని?కలెక్షన్ చేసిన డబ్బును బ్యాంకులో జమ చేస్తున్నారా లేదా అని తెలుసుకొని ఎప్పటికప్పుడు బ్యాంకులో జమ చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ మున్సిపాలిటీలో ఉందా లేదా అని తెలుసుకున్నారు.ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరిస్తున్నారా లేదా అని అడిగి ప్రజలకు తడి పొడి చెత్త వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు.మున్సిపాలిటీలో నర్సరీలు, బృహత్ పల్లె ప్రకృతివనాలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని నర్సరీ టార్గెట్ ఎంత అని అడిగి తెలుసుకున్నారు.టి యు ఎఫ్ ఐ డి సి పనులకు సంబంధించి పనులు ఎలా జరుగుతున్నాయా?పార్క్ పనులు పూర్తి అయిందా అని తెల్సుకుని పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలపగా ఎస్ఈ పబ్లిక్ హెల్త్ తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రీటెండర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎండీఏ సంబంధించిన లేఅవుట్స్ రిజిస్ట్రేషన్ మెయింటైన్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నాయా లేవని అది తెలుసుకోవడం జరిగింది.మున్సిపాలిటీలో గ్రీన్ బడ్జెట్ సరిపోను ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉండకుండా ఎల్ఆర్ఎస్ అప్లికేషన్స్, బిల్డింగ్ పర్మిషన్స్ త్వరగా పూర్తి చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.ప్రతి రోజు ఉదయం వార్డులలో శానిటేషన్ తప్పకుండా చేయాలనీ, వార్డులన్ని పరిశుభ్రంగా ఉంచాలని ,సిబ్బంది అందరు కూడా వార్డు లలో ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌కుమార్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్‌రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మార్చి ఒకటి నుండి గుట్ట బ్రహ్మోత్సవాలు

- 8 న కల్యాణం,11న ఉత్సవాలు ముగింపు
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ఈఓ భాస్కర్‌రావు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి ఒకటి నుండి 11 వరకు వైభవంగా జరుగుతాయని ఆలయ ఈఓ ఏ భాస్కర్‌రావు తెలిపారు.గురు వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్సవాలలో హోమం కూడా నిర్వహిస్తామన్నారు.విశ్వక్సేన పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు.ఘనంగా సంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.ఒకటి నుండి మూడు వరకు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావుతో నృసింహ వైభవంపై ప్రవచనం ఉంటుందన్నారు.6 గంటల నుండి 8:25 వరకు ప్రవచనం నిర్వహిస్తామన్నారు.4న ప్రముఖ సంగీత దర్శకుడు సురేష్‌తో భక్తి సంగీతం,5 న తేలు విజయతో భక్తి సంగీతం,6 న గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంగీత విభావరి 7 న శోభరాజ్‌తో అన్నమయ్య త్యాగరాజ కీర్తనలు ఉంటాయన్నారు.8న స్వామి వారి కల్యాణం ఉంటుందన్నారు.పేరుగాంచిన కళాకారులతోపాటు ఐదు నుంచి ఆరు వరకు 8 నుండి నుంచి 8:30 వరకు స్థానిక కళాకారులకు అవకాశం కల్పించనున్నారన్నారు..భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.భక్తులు అధికంగా హాజరయ్యేందుకు సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 8:30 వరకు టోల్గేట్ లేకుండా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు.స్థానికులకు ఇబ్బంది లేకుండా ఈ చర్య తీసుకుంటున్నామన్నారు.దీంతో పార్కింగ్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తులు దర్శనం చేసుకున్న అనంతరం సేవల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 8:30 నుండి 10 గంటల వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.బ్రహ్మోత్సవాల్లో సేవల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తామని తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

న్యాయవాదుల నియంత్రణకే అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్ 2025

- ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'అడ్వకేట్ అమెండ్‌మెంట్ బిల్లు 2025' బిల్లు పూర్తిగా అడ్వకేట్ల హక్కులను హరించే విధంగా ఉండడమేగాక న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిని తీసివేసే విధంగా ఉందని ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్లను తమ చెప్పుచేతల్లో ఉంచుకుంటూ, న్యాయ వ్యవస్థను నియంత్రించే ప్రయత్నంగా దీనిని చూస్తున్నారన్నారు. గురువారం భువనగిరిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్లుగా ముగ్గురు కేంద్ర ప్రభుత్వం నియమించేవారు ఉండాలనే సవరణ బార్ కౌన్సిల్ పైన కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కిందకే వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సదరు చట్టంలోని నిబంధనలకు సంబంధించిన నియమాలను అమలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వవచ్చనే సవరణ బార్ కౌన్సిల్ మీద కేంద్ర ప్రభుత్వ పెత్తనం కిందకే వస్తుందన్నారు. అభ్యంతరకరమన్నారు.ఎవరైనా అడ్వకేట్‌కి మూడేండ్ల శిక్ష పడి, హైకోర్టు గానీ సుప్రీంకోర్టు గానీ శిక్షను ఖరారు చేసినట్లయితే అతని బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు అవుతుంది అనే సవరణ చాలా కఠినంగా ఉందన్నారు.. ఇంతటి కఠిన నిబంధన ఇతర వృత్తులలో ఉన్నవారికి గానీ, రాజకీయ నాయకులకు గానీ లేకపోవడం గమనార్హమన్నారు. ఏ అడ్వకేట్ అయినా మూడేండ్ల శిక్ష ఉన్న నేరాలలో శిక్ష పడినా లేదా విచారణ ఎదుర్కొంటున్నా, అతను బార్ కౌన్సిల్ మెంబరుగా పోటీ చేయడానికి అనర్హుడనే సవరణ అభ్యర్థులపై తప్పుడు కేసులు బనాయించడానికి అవకాశం కల్పించేదిగా ఉందన్నారు.. ఇది బార్ కౌన్సిల్ ఎన్నికలలో హింసకు దారి తీస్తుందన్నారు. అడ్వకేట్స్ కోర్టులు బాయ్‌కాట్ చేయడం, కోర్టు వర్క్ చేయకుండా దూరంగా ఉండడం వంటివి చేయకూడదనే సవరణ పూర్తిగా అడ్వకేట్ల హక్కులకు భంగకరం, ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, పాల్వంచ జగితయ్య తడకమోహన్, సహాయ కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, శ్రీనివాస్, చింతల రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా కమిటీ సభ్యులు నిహాల్ పాల్గొన్నారు.

సత్యసాయి ఆలయ 48 వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం నమిల గ్రామంలో సత్యసాయి ఆలయ 48వ, వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేకపూజా కార్యక్రమాలు, భజనలు జరిగాయి.ఓంకార సుప్రభాతంతో కార్యక్రమాలనుకు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో ప్రమాదానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

- రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

ఎస్ఎల్బీసీ టన్నెల్ లో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలోని



అమరవీరుల స్మారకభవన్‌లో నిర్వహించిన రైతు సంఘ ం మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా టన్నెల్‌లో కార్మికులు, ఇంజనీరింగ్ అధికారుల ఆచూకీ లభ్యం కాకపోవడం చాలా దురదృష్ట కరమన్నారు. గత ప్రభుత్వాల కారణంగానే ప్రమాదానికి కారణమని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు మంత్రులు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దే ఉండి ముమ్మరంగా రక్షించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. టన్నెల్‌లో లోపల భాగంలో నాణ్యతా లోపం కారణంగానే ఈ సంఘటనకు దారితీసిందని తెలిపారు.జరిగిన సంఘటనను ముందు చూపి ప్రాజెక్టును నిలిపివేసే కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. రెండు లక్షల ఏకకాల రుణమాఫీని అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పెండింగ్‌లో ఉన్న రైతు భరోసాను రైతులందరికీ ఏకకాలంలో చెల్లించాలని కోరారు.మిర్చి రైతులకు క్వింటాల్‌కు రూ.25వేల ధరతో పాటు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల మల్లేష్, మిర్యాల భరత్, వరికుప్ప ముత్యాలు, మండల కార్యదర్శి వేముల లింగస్వామి, మండల సీనియర్ నాయకులు యాట యాదయ్య, పగడాల కాంతయ్య, దొండ వెంకన్న, సీఐటీయూ మండల సీనియర్ నాయకులు యసరాని శ్రీను, కట్ట లింగస్వామి, పర్సగోని లింగస్వామి పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని మండలంలోని బూర్గుల తండా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బోగ్ బండార్ అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో సంత సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ సింగర్ ఎస్టీ నాయక్ గ్రామ నాయకులు, ఉద్యోగులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | ఫిబ్రవరి 28, 2025 | www.navatelangana.com

'ఉపాధ్యాయ సమస్యలపై అలుగుబెల్లి నిరంతర పోరాటం'



నవతెలంగాణ-వేములపల్లి

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం పోలింగ్ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వీరి వెంట మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, పాల్వాయి రామిరెడ్డి, పతాని శ్రీను, పుట్ట సంపత్, వడ్డగాని సైదులు, వినయ్ కుమార్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-నూతనకల్

ఉమ్మడి ఖమ్మం నల్లగొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ వేణు మాధవరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. మొత్తం 41 ఓట్లకు గాను 39 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో 30 మంది పురుషులు 9మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోగిస్తున్న సైరన్ల మోత..

- **అనుమతులు లేకుండా వాహనాలకు బిగింపు**
- **రాజకీయ పలుకుబడితో సైరన్ల మోత**

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రయివేటు వాహనాలకు సైతం యథెచ్ఛగా సైరన్‌లు బిగించుకుని రోడ్డు పై పెద్ద ఎత్తున శబ్దాలు చేస్తుండడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీస్‌స్టేషన్ ముందు, ప్రజాప్రతినిధుల, సైతం ప్రైవేట్ వాహన యజమానులు తమ వాహనాల్లో అక్రమంగా సైరన్ల బిగించుకుంటున్నారు. రోడ్డుపై ఒకసారి సైరన్‌లు మోగుతుండడంతో ఉన్నతాధికారులలో, ముఖ్యమైన ప్రజాప్రతినిధులో అని మీతో వాహనదారులు రోడ్డు పక్కకి జరిగి సైడ్ ఇస్తున్నారు. తీరా చూస్తే వాళ్ల ఓ సాధారణ నాయకుడు అని తెలిసి బిత్తరపోతున్నారు. కొంత రాజకీయ పలుకుబడి ఉన్న వారు సైతం తమ ప్రయివేటు వాహనాల్లో అంబులెన్స్ పోలీస్ లాంటి రకరకాల సైరన్లను బిగించుకుంటున్నారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సైతం వారి వాహనాలకు సైడ్ ఇవ్వడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా సిగ్నల్ వద్ద, టోల్ వద్ద, పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉన్నచోట్ల ట్రాఫిక్ జామ్ అయినాచోట్ల ఈ ప్రయివేటు వాహనదారులు సైరాన్లను మోగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికు గురవుతున్నారు.ప్రధానంగా నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట, ఆలేరు, భువనగిరి, బీబీనగర్, అక్రమ సైరాన్ల మోత బాగా అనిపిస్తున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు.ప్రయివేటు వాహనాలకు సైతం అంబులెన్స్ సైరన్ ఉండడంతో ... ప్రజలు వెంటనే దారి ఇస్తున్నారు. కానీ సైరన్ కొందరు నిబంధనలు తుంగలో తొక్కి ఇస్తారాజ్యంగా సైరాన్లను ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా ప్రయివేటు వాహనాలను ఏర్పాటు చేసుకున్న సైరన్లను తొలగించాలని కోరుతున్నారు.



పోలింగ్ తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ తీరును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు.గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు గాను జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాలలోని సీసీ కెమెరాలు ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల లో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. జిల్లాలో 2664 ఓట్లకు గాను 2530 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, ఈడీఎం గఫార్, సిబ్బంది పాల్గొన్నారు.

మండలానికి పాకిన కోడి పందాలు

నవతెలంగాణ-మద్దిరాల

కోడి పందాల జూదం మండలానికి పాకింది. మండలంలోని చందుపట్లలో మహా శివరాత్రిని గుట్టుగా చూపిస్తూ కొంత మంది పంద్యం రాయుళ్ల గుట్టు చప్పుడు కాకుండా కోడి పందాలు నిర్వహిస్తున్న రనే సమాచారం మేరకు స్థానిక పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించగా నిర్వహణ దారులు దొరికారు. ఎస్సై వీరన్న తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మద్యాహ్నం 12 :30 ని.లకు చందుపట్ల గ్రామ శివారుణ చందుపట్ల గ్రామానికి చెందిన పాల్వాయి సురేష్, కొరివి మహేశ్, ఊకల్ గ్రామానికి చెందిన గార్ల లక్ష్మణ్, భూక్యా శ్రీను, పస్తాల గ్రామానికి చెందిన బోజ్జా యల్లయ్యలు అరుగురు కలిసి (04) పందెం కోళ్ళతో డబ్బులు పందెంగా పెట్టి ఆడుతుండగా తమకు అందిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి వారిని, పందెం కొళ్లను పట్టుబడి చేసి వారి దగ్గర నుండి పందెంగా పెట్టిన రూ.4800, 5 సెల్ ఫోన్స్, 2-బైక్‌లు, 1-ఆటో, 16-పందెం కోళ్ళ కత్తులు సీజ్ చేసి వారందరి పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇక మీదట ఎవరైనా ఎలాంటి జూడాలు (బెట్టింగ్) ఆడిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నాడు నీటి ఊట కారణంగానే నిలిచిన సొరంగం పనులు



- **సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఐదేండ్లుగా సొరంగం పనులు ముందుకు కదలకపోవడానికి నీటి ఊటనే కారణమని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. హరీశ్‌రావు నేతృత్వంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రమాద ఘటన వద్దకు బయలుదేరే ముందు నల్లగొండలో ఆయన మీడియాతో మాట్లాడారు.నీటి ఊటను ఎదుర్కోవడానికి మేం చేసిన ప్రయత్నాలన్ని విఫలమయ్యాయి. నీటిని బయటికి పంపించేందుకు నెలకు రూ.కోటిన్నర ఖర్చు వచ్చేదన్నారు. నేను విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నాను కాబట్టి పరిస్థితిని డైరెక్టుగా చూశానన్నారు. టెక్నాలజీ సరైంది కాదని ఆనాడే చెప్పాం.. ముమ్మాటికి ఇది ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కూలీల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.ఆయన వెంట నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లాను సందర్శించిన ఎన్‌ఐపీపీఎఫ్‌పీ అధికారి డాక్టర్ మితా చౌదరి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా లో 15వ ఆర్థిక సంఘం, ఆరోగ్య నిధుల పురోగతిని అంచనా వేసేందుకు డా.ఎం.మనోహర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అధ్వర్యంలో భారత ప్రభుత్వ అధికారుల బృందం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ(ఎన్‌ఐపీఎఫ్‌పీ) నుండి డా. మితా చౌధురి నేతృత్వంలోగురువారం 27 యాదాద్రి భువనగిరి జిల్లాను సందర్శించారు. ఈ అధికారుల బృందం, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 15వ ఆర్థిక సంఘం ఆరోగ్య శాఖకు సంబంధించిన నిధుల పర్యవేక్షణలో భాగంగా భారత ప్రభుత్వ అధికారుల బృందం యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భువనగిరి, తెలంగాణ డయాగోస్టిక్ సెంటర్, భువనగిరి, బస్తీ దావఖాన జగదేవ్‌పురగడ్డ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భువనగిరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వలిగొండ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అరూర్ ని సందర్శించి 15వ ఆర్థిక సంఘం, ఆరోగ్య శాఖకు సంబంధించిన పురోగతిని సమీక్షించారు. ఫార్మసీ, నర్సింగ్ సేవల గురించి పరిశీలించడం నిధుల వినియోగంగురించి, ఇంకా కావాల్సిన సదుపాయాల గురించి సంబంధిత డాక్టర్స్, స్టాఫ్‌తో మాట్లాడారు. ఈ బృందం యొక్క సందర్శన ముఖ్య ఉద్దేశం బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ బ్లాక్ స్థాయిలో ప్రజా ఆరోగ్య మౌలిక వసతులు, సేవలను బలోపేతం చేయడానికి అన్ని ఏర్పాటు చేయబడుతున్నాయన్నారు. యూనిట్లు గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. 15వ ఆర్థిక సంఘం బ్లాక్ స్థాయిలో డీసెంట్రలైజ్డ్ చేయడం కొరకు మరియు ఆరోగ్య సేవలు మెరుగుపరచడానికి నిధులను కేటాయించబడుతయన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ అధికారుల బృందం, యద్రాద్రి భువనగిరి జిల్లా లో జరుగు కార్యక్రమాలపైన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డా. చిన్ననాయక్, డా.రాజారావు, సూపరింటెండెంట్ జి జి హెచ్ భువనగిరి, డిప్యూటీ డీహెచ్‌ఎంఓలు డాక్టర్ శిల్పిని, డా. యశోద, ప్రోగ్రాం అధికార్లు, డా. సాయిశోభ, డా. సుమన్ కళ్యాణ్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన దూరేపల్లి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట ఆ పార్టీ నాయకులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, దొరేపల్లి యాదగిరి, చెరుకు వెంకటాద్రి, కందాల శ్రీనివాసరెడ్డి, సతీష్ ఉన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-చౌటుప్పల్

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని పెద్దిగారి విఘ్నేశ్, పోలోజు అనిల్‌కుమార్ తెలిపారు.చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామస్థాయి వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఆర్‌ఎస్ ఫాలోవర్స్‌కు రూ.11,111, ద్వితీయ బహుమతి స్వామి వివేకానంద యూత్‌కు రూ.5555 గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడ్తాయన్నారు. క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలని సూచించారు. ఉత్తమ చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ శేఖర్‌గౌడ్, గట్టు మొగులయ్య, కంచర్ల సాయి, బొల్లమోని శ్రీకాంత్, కొలుకులపల్లి రాజశేఖర్, రెడ్డమోని శివ, వాలీబాల్ క్రీడాకారులు బొల్లమోని గణేశ్, అన్నమోని వినయ్, గట్టు సాయి, గంగపురం ప్రవీణ్, గట్టు సందీప్, భాను, పోలోజు శ్రావణ్, సిలివేరు చంద్రకాంత్, రవి, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

- **రియల్ ఎస్టేట్ వ్యాపారవేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్**



నవతెలంగాణ-మునుగోడు

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని రియల్ ఎస్టేట్ వ్యాపారవేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో కుటుంబ సభ్యులతో పాటు దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ అన్న ప్రసాదం కార్యక్రమంలో ఏర్పాటు చేయడంతో గ్రామంలోని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోనే ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శివాలయంలో అన్న ప్రసాదం చేసే అవకాశం తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నరసింహ సైదులు, సునీల్ సులేమాన్ ఉన్నారు.

నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపు కోరుతూ సిపిఐఎం, యుటిఎఫ్ ప్రజాసంఘాల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలింగ్ కేంద్రానికి సమీపంలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల అభ్యర్థి నర్సిరెడ్డికి సిపిఐఎం, యుటిఎఫ్ ప్రజాసంఘాలు మద్దతు తెలుపుతూ, ఏర్పాటుచేసిన బ్యాలెట్ నమూనా కేంద్రం వద్ద ఉపాధ్యాయ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, అడ్వకేట్లు, పట్టభద్రులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది విజ్ఞతతో ఆలోచన చేసి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సాయంత్రం ఎన్నికల సమయం ముగిసే సరికి ఆలేరు పోస్టల్ నెంబర్ 129 లో, 97 ఓట్ల గాను 93 ఓట్లు మొదటి ప్రాధాన్యత, రెండవ ప్రాధాన్యతా 61/60, కాగా 98,36 శాతం, 3 వ ప్రాధాన్యతా ఓట్లు 36గాను, 33 పోల్ అయ్యాయి.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, నాయకులు జూకంటి పౌల్, యూటీఎఫ్ జిల్లా నాయకులు బొమ్మకంటి బాలరాజు, మండల కార్యదర్శి వెంకటేష్, సయ్యద్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

శివపతాక జెండావిష్కరణ



నవతెలంగాణ-భువనగిరి

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి హౌసింగ్ బోర్డ్‌లో గల శాఖలో మహాశివరాత్రి సందర్భంగా శివ పతాకజెండాను ఆవిష్కరించారు.ఇన్‌చార్జి బికే.చంద్రఅక్కయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్‌సంస్థ స్థాపించి నేటికీ 89 ఏండ్లు పూర్తయ్యిందన్నారు.స్వయంగా పరమశివుడు ద్వారా స్థాపించబడిన ఈ సంస్థ మానవాళికి ఎన్నో ఆధ్యాత్మికసేవలు ఉచితంగా అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్‌కుమార్ విశ్వంలో శాంతిస్థాపన కోసం బ్రహ్మకుమారిస్ పనిచేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమానికి ఎం.బాలేశ్వర్, బికె.రామేశ్వర్, ఎం.శ్రీనివాస్, బ్రహ్మచారి, బికె ముత్తిరెడ్డి, బీకే.అరుణ, ప్రేమలత, సరస్వతి, లావణ్య, విద్యాసాగర్ పాల్గొన్నారు.

చింత పెద్దయ్య మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలం తొండలవాయి గ్రామానికి చెందిన చింత పెద్దయ్య అకాల మృతి చెందగా బీఆర్‌ఎస్ మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య, యువ నాయకులు చిరుమర్తి మనోజ్‌లు చింత పెద్దయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చింత ప్రమీల, గ్రామస్తులు ఉన్నారు.

హోరాహోరీగా మహిళా కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-పెద్దవూర

గుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామంలో మహా శివరాత్రికి భక్తామార్కండేయ స్వామి జాతర సందర్భంగా తెలుగు రాష్ట్రాలస్థాయి మహిళా కబడ్డీ పోటీలు హోరాహోరిగా జరుగుతున్నాయి. ఈ పోటీలకు మొదటి బహుమతి రూ.50,016 దాత గడ్డం హనుమాన్ రెడ్డి, బొల్లిగొర్ల వెంకటేశ్వర్లు, నడ్డి శంకర్ ఈనాడు ఏజెంట్, నడ్డి రామలింగయ్య మల్లేష్, కస్తూరి నరేందర్,రెండవ బహుమతి రూ.40,016 దాత ముదిరాజ్ సంఘం మూడవ బహుమతి రూ.30,016 దాత పాకాల కోటేష్, పిల్లి శ్రీను, పిల్లి రాంబాబు, పేర్ల చిరంజీవి, కాంసాని మధు, ఆడేవు కుమార్, నాల్గవ బహుమతి రూ.20,016దాత గొర్ల కాపర్ల సంఘం మొసంగి,ఐదవ బహుమతి 15,016 దాత సిరి రియల్ ఏస్టేట్ నిర్సనమెట్ల బాలు, ఆవుల వెంకన్న,ఆరవ బహుమతి రూ.10,016 దాత పిల్లి రాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు పిల్లి రాంబాబు,ఏడవ బహుమతి రూ.6,016, దాత కెడిఆర్ యువసేన, మొసంగి వారు బహుమతులు అంద జేయనున్నారని ఆలయ చైర్మెన్ రేపాల శ్రీనివాసులు తెలిపారు.

గట్టగల ఎల్లయ్య సేవలు వెలకట్టలేనివి

సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పాముకుంట గ్రామంలో గట్టగళ్ళ ఎల్లయ్య 20వ వర్ధంతి గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఎల్లయ్య పేద ప్రజల కోసం శ్రమించారని ఆయన చేసిన సేవలు కొనియాడారు.భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమి పంచిన ఘనత ఎల్లయ్యకు దక్కిందన్నారు.నిరుపేదలకు ఇండ్లు, పింఛన్లు గ్రామంలో పేద ప్రజల సమస్యల కోసం కృషి చేశారన్నారు.ఎల్లయ్య సీపీఐ మండల కార్యదర్శిగా ఉన్నప్పుడు గ్రామంలో సర్పంచ్ పదవి కూడా కైవసం చేసుకుందన్నారు.కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు.ఎల్లయ్య స్తూపానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పార్టీ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరు రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గొడుగు నర్సింహులు, కుటుంబసభ్యులు బాబురావు, మాచర్ల నర్సయ్య, నంద మల్లేశం, నంద భిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటం

నవతెలంగాణ-భువనగిరి

హస్త ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు స్థానిక సంస్థల నామినేటెడ్ పదులలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని ఎన్‌పీఆర్డీ జిల్లా కోశాధికారి కొత్త దళిత డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏడో వార్డులో ఎన్‌పీఆర్డీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగులను జాలి, దయా, కరుణ అంటూ మభ్యపెడతారే తప్ప, హక్కులు ఇవ్వడం లేదన్నారు వికలాంగుల హక్కుల కోసం 2010 ఫిబ్రవరి 21, 22వ తేదీలలో ఎంపీ ఆర్డీ కలకత్తా పట్టణంలో ఏర్పడిందన్నారు.ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. బడ్జెట్‌ను సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దండు స్వరూప, గంగయ్య జాహంగీర్ పాల్గొన్నారు.



ప్రశాంతంగా పోలింగ్

- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 93.70 శాతం పోలింగ్**

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో 8 మండలాలలో 556 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లలో 521 ఓట్లు పోలయ్యాయి. 93.70 శాతం పోలింగ్ నమోదయింది. వీరిలో పురుషులు 323 మహిళలు 198 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేవరకొండ మండలంలో 221 ఓటర్లలో207 ఓట్లు పోలింగ్ అయ్యాయి. వీరులో 126 పురుషులు 81 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేవరకొండ మండలంలో 93.66శాతం నమోదయ్యింది. కొండమల్లేపల్లి మండలంలో 84 ఓటర్లలో పురుషులు 49 మంది మహిళలు 31 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీఏపల్లి మండలంలో 35 మంది ఉపాధ్యాయ ఓటర్ల లో 23 మంది పురుషులు 9 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుండ్లపల్లి మండలంలో 55 మంది ఉపాధ్యాయ ఓటర్లలో 52 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 32 మంది పురుషులు 20 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా 94.54శాతం పోలింగ్ నమోదయింది. చందంపేట మండలంలో 24 మంది ఓటర్లలో 12 మంది పురుషులు నలుగురు మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 66.66శాతం నమోదు కావడంతో చందంపేట మండలంలో అతి తక్కువ పోలింగ్ నమోదయ్యింది. నేరేడు గుమ్మ మండలంలో 12 మంది ఉపాధ్యాయ ఓటర్లలో 9 మంది పురుషులు ముగ్గురు మహిళలు ఓటు హక్కును వినియోగించుకోగా 100శాతం నమోదైన పోలింగ్ కేంద్రంగా గుర్తించబడింది. చింతపల్లి మండలంలో 87 మంది ఉపాధ్యాయ ఓటర్లలో 46 మంది పురుషులు 40 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చింతపల్లి మండలంలో 98.85శాతం పోలింగ్ నమోదయింది. గుర్రంపోడు మండలంలో 26 మంది ఓటర్లలో 18 మంది పురుషులు ఏడుగురు మహిళలు ఓటు హక్కు వినియోగించుకోవడంతో 96.15శ్యాతం నమోదయింది. గుడిపల్లి మండలంలో 12 మంది ఉపాధ్యాయ ఓటర్లలో 8 మంది పురుషులు ముగ్గురు మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



నాగర్జునసాగర్: గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో 94 శాతం నమోదయింది. ప్రారంభమైనప్పటినుండి మధ్యాహ్నం వరకు అడపా దడపా పోలింగ్ జరిగిన గంట ముందు ఉండగానే 94శాతం ఉపాధ్యాయులు తమ ఓట్లను ఉపయోగించుకున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండలంలో 103 ఉపాధ్యాయ ఓట్లు ఉండగా వాటిలో మూడు ఓట్లు రెండుసార్లు నమోదయి ఉండడంతో 100 ఓట్లు మాత్రమే పరిగణలోకి వచ్చాయి. వీటిలో 94 మంది ఉపాధ్యాయులు తమ ఓట్లను వినియోగించుకున్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో సాగర్ పోలీసుల బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిశాయి.

గరిడేపల్లి :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన గరిడేపల్లి లో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 94 మంది ఓటర్లు ఉండగా 89 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పురుషులు 60, మహిళలు 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 94.68% ఓట్లు నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రాన్ని, పోలింగ్ సరళిని మండల తహసిల్దార్ కవిత పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.